NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక  మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

సోమ వారం 28-4-2025 03



## తెలంగాణ తదుపరి ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణారావు!

### మే 1 నుండి తెలంగాణ ప్రధాన కార్యదర్శిగా విధులు

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ తదుపరి ప్రధాన కార్యదర్శిగాకె.రామకృష్ణారావు ను నియమించింది ప్రభుత్వం. తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. 1989 బ్యాచ్ కు చెందిన ప్రస్తుత సీఎస్ శాంతి కుమారి 2021 జనవరి నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తు న్నారు.

శాంతి కుమారి పదవి కాలం ఈనెల 30న ముగియ నుంది.ఈ నేపథ్యం లో తదుపరి సీఎస్ గా రామకృష్ణారావు పేరును ఖరారు చేశారు. 1990 బ్యాచ్‌కు చెందిన రామకృష్ణారావు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఆర్థిక శాఖ బాధ్యతలు నిర్వర్తిస్తున్నా రు. వచ్చే ఆగస్టులో ఆయన రిటైర్ కానున్నారు. ప్రస్తుతమున్న ఐఏఎస్ లలో శశాంక్ గోయల్ తరువాత రామకృష్ణారావు సీనియర్ గా ఉన్నారు. ఆర్థిక శాఖలో ఆయన చేసిన సేవలు, ఆర్థికంగా రాష్ట్రాన్ని ముందుకు నడిపించడంలో తనకున్నఅనుభవం తోడ్పడుతుం దన్న ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ఆయనను నియమించారు. రామకృష్ణారావు గతంలో నల్లగొండ జాయింట్ కలక్టర్, గుంటూరు కలెక్టర్ గా కూడా విధులు నిర్వహిం చారు. రామకృష్ణారావు మే 1 నుండి తెలంగాణ ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వహించనున్నారు.

## మత్తు పదార్థాల నియంత్రణలో శ్రమించిన అధికారులకు డీజీపీ చేతుల మీదుగా రివార్డులు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

విస్తృత స్థాయిలో మత్తు పదార్థాలను పట్టుకోవడంలో ప్రతిభ కనబరచిన వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారులకు రాష్ట్ర డీజీపి చేతుల మీదుగా రివార్డులు అందుకున్నారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధ్వర్యంలో శనివారం రాత్రి హైదరాబాద్ డీజీపీ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో యాంటీ నార్కోటిక్స్ అధ్వర్యంలో గంజాయి లాంటి మత్తు పదార్థాలను పట్టుకొవడం శ్రమించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఇన్స్ స్పెక్టర్లు కరుణాకర్, సుధాకర్ రెడ్డి, సార్ల రాజు, శ్రీధర్ ను రాష్ట్ర డీజీపీ డా.జితేందర్ అభినందించి రివార్డులను అందజేసారు. ఈ నందర్భంగా రివార్డులను అందుకున్న అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అభినందించారు.

## ప్రజా బహిరంగ సభలను బహిష్కరించాలి: రాజనాల శ్రీహరి పిలుపు



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

టిఆర్ఎస్ కోట్ల డబ్బులు వృధా చేసి ఏమి సాధిస్తారు. ఒక పక్కన పొల్యూషన్ నిరంతరిం చాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సభలు చేస్తూ ఉ ంటే అని రాజకీయ పార్టీలు. మాత్రం సభలు నిర్వహించడం. బాధాకరం దీనివల్ల ఏమి సాధి స్తారని. రాజనాల శ్రీహరి రాజకీయ పార్టీలకు సూటి ప్రశ్న. సభలు ద్వారా మహిళలు రోడ్లపై లాగడం మద్యం సేవించి రోడ్డు ప్రమాదాలను గురవుతున్న. ట్రాన్స్పోర్టేషన్ ద్వారా పొల్యూషన్ పెరగడం ప్రజలకు డబ్బులు ఇచ్చి. అవినీతి పరులను చేయడం ఫ్లెక్సీల వాళ్ళ పొల్యూషన్. మద్యం పంచడం ద్వారా వారి ఆరోగ్యాన్ని. పరం చేసుకోవడం వల్ల. ఏది సాధిస్తారు. అమెరికన్ చూసి. నేర్చుకోవాలి. బ్యాటరీ. బస్సుల ద్వారా. పొల్యూషన్ నియంత్రించాలి. కేంద్ర ఆలోచన ఉంది. ఇటువంటి రాజకీయాలు. నేను ఒకటే చె బుతున్న అని రాజకీయ పార్టీలు బహిరంగ సభలను. బహిష్కరించాలని నేను కోరుకుంటున్నా .

## ఫార్మసీ ఆఫీసర్‌గా జీ.ఓ ఉత్తర్వులు ఇచ్చిన ప్రిన్సిపల్ సెక్రటరీ డా. క్రిస్టినా జడ్ చోంగ్‌కు కృతజ్ఞతలు

### స్టేట్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ గౌడ్



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్స్ అసోసియేషన్ సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డా. క్రిస్టినా జడ్ చోంగ్త్%జూ% ని సచివాలయం లో ని ఛాంబర్ లో కలిసి 'ఫార్మసీ ఆఫీసర్" జీ.ఓ వచ్చిన సందర్భంగా పూల బోకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది.అలాగే వైద్య ఆరోగ్య శాఖలో ఫార్మసీ ఆక్ట్ అమలు చేయాలని, అలాగే పెండింగ్ సమస్యలు పరిష్కారం చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఫార్మసిస్ట్ లు అన్ని సమస్యలు మీద ఫార్మసీ ఆక్ట్ 1948,,సెక్షన్ 42 అమలు చేయాలని మేడం తో మాట్లాడి ఈ క్రింది సమస్యలు పరిష్కారం చేయాలి అని రిప్రజెంటేషన్ ఇవ్వ డం జరిగింది.

**ఫార్మసిస్ట్స్ ప్రధాన సమస్యలు:**

1.భస్తీ ధవఖానాల్లో ఫార్మసిస్ట్ లను నియమించాలి.
2.పల్లె ధవా ఖానాల్లో ఫార్మసిస్ట్ లను నియమించాలి.
3. ప్రతి జిల్లా లో డి వి ఎల్ యం లలో ఫార్మసిస్ట్ గ్రేడ్ 1 లను నియమించాలి.
4. ప్రతి జిల్లా డి.యం.హెచ్.ఓ ఫార్మసీ స్టోర్స్ లో ఫార్మసిస్ట్ గ్రేడ్ 2 మరియు గ్రేడ్ 1 పోస్ట్ లు మంజూరు చేయాలి.5. ప్రతి జిల్లా టీచింగ్ ఆసుపత్రు లలో ఫార్మసిస్ట్ గ్రేడ్ 1 రెండు పోస్టులు,మరియు ఫార్మసీ సూపరవైజర్స్ రెండు పోస్ట్ లు, మరియు ఫార్మసిస్ట్ గ్రేడ్ 2 పన్నెండు పోస్ట్ లు మంజూరు చేయాలి.6.ఫార్మసీ ఆఫీసర్ పోస్ట్స్ అన్ని జిల్లాల్లో ని టీచింగ్ ఆసుపత్రులలో కాళీ గా ఉన్నాయి.ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఇచ్చిన సర్కులర్ ప్రకారం 13సం. లు సర్వీస్ పూర్తి చేసిన ఫార్మసిస్ట్ లకు ఫార్మసీ సూపర్ వైజర్ పోస్ట్ లలో నియమించాలి.పైన పేర్కొన్న ప్రధాన సమస్యలు అన్నింటిని శ్రద్ధగా విన్న ప్రిన్సిపల్ సెక్రటరీ గారు కొంత సమయం ఇస్తే ఫార్మసీ ఆక్ట్ 1948 సెక్షన్ 48 ని తప్పకుండా అమలు చేసి మందులు ఉన్న ప్రతీ చోట ఫార్మసిస్ట్ పోస్ట్స్ మంజూరు చేస్తా మని హామీ ఇచ్చినారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్స్ అసోసియేషన్ సెంట్రల్ కమిటీ నాయకులు వేణు గోపాల్ రెడ్డి, కంద కట్ల శరత్ బాబు, జాలిగామ అశోక్, జె. సురేష్ కళ్యాణ్, యాదయ్య, శ్రీధర్ రెడ్డి, రవి కుమార్, అహ్మదూల్లా ఖాన్, ముతార్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే వేధిస్తున్న ప్రతిపోలీస్ లెక్క తెలుస్తాం!

**బీఆర్ఎస్ కార్యకర్తల్ని వేధించేవారిని వదిలిపెట్టబోం!కేసీఆర్ హెచ్చరిక**

**ఇక నుంచి నేను బయలుదేరతా! ఎవరి లెక్కలు ఏంటో తీద్దాం?**

**కరెంట్ సరఫరా,రైతుబంధు, ధాన్యం కొనుగోళ్లతోపాటు అన్నిట్లో ఫెయిల్!**

**శుష్క వాగ్దానాలు నోటికొచ్చినట్లు వాగడంతప్ప కాంగ్రెస్ చేసిందేమిటి?**

**30 శాతం కమీషన్లు తీసుకోవడమే కాంగ్రెస్ చేసిన మొదటి పని?**

చెన్నూరి అన్వేషి
(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)







తమ పార్టీ కార్యకర్తల్నివేధించేవారిని వదిలిపెట్టబోం! ఇదీ రజతోత్సవ సభ వేదికగా పోలీసులను ఉద్దేశించి కేసీఆర్ చేసిన హెచ్చరిక. గులాబీబాస్ వ్యాఖ్యలతో కేసుల విషయాన్ని బీఆర్ ఎస్ నాయకత్వంసీరియస్‌గాతీసుకున్నట్లు స్పష్టమవుతోంది.

సభకు తరలి వస్తున్న బీఆర్ఎస్ శ్రేణులను, ప్రజలను పోలీ సులు అడ్డుకుంటున్నారని మండిపడ్డారు కేసీఆర్.వరంగల్ లోని ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవర బహిరంగ సభలో గులాబీ బాస్ కేసీఆర్ ప్రసంగిస్తూ , పోలీసులు ఎందుకు తొందర పడు తున్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా యాక్టివిస్టులను ఎందుకు అరెస్ట్ చేస్తున్నారు. పోలీసులు ఇవాళ డైరీలోరాసుకోండి మళ్లీవచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే!

ఇది ఆపడం ఎవరితరం కాదు.

మా కార్యకర్తల్ని,నేతల్ని ప్రజలను ఇబ్బంది పెట్టిన ప్రతి పోలీస్ లెక్క అధికారం లోకి వచ్చిన వెంటనే తెలుస్తాం అంటూ గులాబీ బాస్ ఘాటుగా హెచ్చరించారు20 శాతం ప్రభుత్వం కాంగ్రెస్ ది.ఇక నుంచి నేను బయలుదేరతా! ఎవరి లెక్కలు ఏంటో తీద్దాం కాంగ్రెస్ నయవంచక ప్రభుత్వం. కరెంట్ సరఫరా, రైతుబంధు, ధాన్యం కొనుగోళ్లలో, భూముల ధరలు పెంచడంలో ఫెయిల్. అబద్ధపు వాగ్దానాలు ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం, 20-30 శాతం కమీషన్లు తీసుకోడమే కాంగ్రెస్ పని అని కేసీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు గోల్‌మాల్ చేయడంలో, అబద్ధాలు చెప్పడంలో కాంగ్రెస్ పార్టీని మించిన పార్టీ లేదు.ఇక్కడ ఉన్నోళ్ళు చాలరని, ఢిల్లీ నుండి డూప్లికేట్ గాంధీలు కూడా వచ్చి స్టేజీల మీద చప్పట్లు కొట్టి, డాన్సులు వేసి మరీ లేనిపోని హామీలు ఇచ్చారు.కాంగ్రెస్ నేతలు ఎన్నికలకు ముందు ఎన్నో చెప్పారు. ఢిల్లీ నుంచి వచ్చిన నకిలీ గాంధీలు ఎన్నో హామీలిచ్చారు. మేము పింఛను రూ.2 వేలు ఇస్తే కాంగ్రెస్ వాళ్లు రూ.4 వేలు ఇస్తామన్నారు.ఇచ్చారా? మేము రైతు బంధు రూ.10 వేలు ఇస్తే వాళ్లు రూ.15 వేలు ఇస్తామన్నారు. ఇచ్చారాచదువుకునే విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామని చెప్పారు. ఇచ్చారా?. రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పారు.చేశారా ?. కల్యాణలక్ష్మి స్కీమ్ రూ.లక్షతోపాటు తులం బంగారం ఇస్తామన్నారు. ఇచ్చారా? ఇప్పటికీ కూడా పించన్లు ఏమాత్రం పెరగలేదు. రైతులకు రుణమాఫీ పూర్తి కాలేదు. ఎన్నో హామీలిచ్చి ప్రజల్ని తప్పుదారి పట్టించారు. ఉచిత బస్సులు పెట్టి మహిళలు జుట్లు పట్టుకొనే పరిస్థితి తీసుకొచ్చారు. 2014 కు ముందున్న పరిస్థితులు మళ్లీ వచ్చాయంటూ కేసీఆర్ ధ్వజమెత్తారుకేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయడం మీ తరమా?

తన ప్రసంగంలోకాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలని చూస్తున్నారు.ఇది సాధ్యమా మన సభకు ప్రజలు రాకుండా అనేక ఆటంకాలు సృష్టిస్తున్నారు.

బీఆర్ఎస్ సభల్ని ఆపుతారా?

ఈ ప్రభంజనాన్ని ఎలా ఆపుతారు? కేసీఆర్ కిట్స్ ను ఎందుకు బంద్ చేశారు.ఎవరైనా వాటిని ఆపుతారా? ప్రభుత్వం నడపడం చేతకాక ఆర్థికంగా దివాళా తీసే పరిస్థితికి తీసుకొచ్చారు.

వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీని తీసుకొచ్చారు అది మంచి పథకమని నేను కొనసాగించాను. ఆరోగ్య శ్రీ పథకం పేరు కూడా మార్చ కుండా మేము కొనసాగించామని కేసీఆర్ వెల్లడించారు.కానీ, ప్రస్తుతం తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కేసీఆర్ కిట్స్ ను ఎందుకు బంద్ చేశారు అని అడిగారు.ఎవరైనా వాటిని ఆపుతారా? పేదల కోసం తీసుకొచ్చి ఈ పథకాన్ని ఆపడం దారుణమని పేర్కొన్నారు. కాంగ్రెస్ కు ప్రభుత్వం నడపడం చేతకాక రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీసే పరిస్థితికి తీసుకొచ్చారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మే 12నుండి అమరజీవి కామ్రేడ్ ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు

**మే 12న మచ్చాపూర్ స్థూపం వద్ద ప్రారంభ సభ.**

**యంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

వరంగల్ సిటీ నీలగిరి వార్త.



వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, అసెంబ్లీ టైగర్ యంసిపిఐ(యు) వ్యవస్థాపక నేత అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ గారి శతజయంతి వార్షికోత్సవాల ప్రారంభ సభ మే 12 వ తేదీన మచ్చాపూర్ స్థూపం వద్ద జరుగుతుందని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ తెలిపారు. ఈరోజు దుగ్గొండి మండలంలోని రేబల్లె గ్రామంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ పేర బోయిన చేరాలు అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కామ్రేడ్ ఓంకార్ త్యాగాలకు నిలువెత్తు ఆదర్శం అని రాజకీ యాలకు వన్నె తెచ్చిన త్యాగధనులు అని చట్టసభల్లో ప్రజా ప్రతి నిధులు ఎలా వ్యవహరించాలో ఆచరించి చూపి వన్నె తెచ్చిన మహోన్నత నేత అని అన్నారు.కామ్రేడ్ ఓంకార్ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట విరమణ తరువాత నర్సంపేట కేంద్రంగా మలి దశ భూ పోరాటం ప్రారంభమైందని అది జిల్లా వ్యాప్తంగా విస్తరించి లక్షలాది ఎకరాల భూ పంపిణీ జరిగిందని ఇది సహించని భూస్వాములు నరహంతక ముఠాలు కలిసి సాగించిన నిర్బంధంలో వందలాది మంది కార్యకర్తలు అమర త్వం పొందినారని ఈ క్రమంలో నిర్బంధం పేరుతో నాటి సిపిఎం నాయకత్వం కామ్రేడ్ ఓంకార్ ని పార్టీ నుంచి వెళ్ళగొ ట్టడం జరిగిందని ఆ సమయంలో కామ్రేడ్ ఓంకార్ ప్రజ లందరి ఒత్తిడితో 1984 ఫిబ్రవరి 18వ తేదీన వరంగల్ నగరంలో మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (యంసిపి)ని ఏర్పాటు చేయడం జరిగిందని, కొద్ది కాలంలోనే ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన సంబంధాలతో మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇం డియా (యంసిపిఐ)గా ఏర్పాటు చేయడం జరిగిందని 2006లో మరికొన్ని రాష్ట్రాల నుంచి పార్టీలో చేరికల తో దేశం లో కమ్యూనిస్టులను ఐక్యం చేయాలనే లక్ష్యంతో యంసిపిఐ (యు)గా పని చేస్తున్న క్రమంలో దేశంలో ఉన్న కుల సమస్యను కమ్యూనిస్టు పార్టీలు విస్మరించి అగ్రవర్ణాల చేతిలోకి దేశ పాలనా పగ్గాలు శాశ్వతంగా చేరడమే కాకుండా కమ్యూనిస్టు పార్టీల్లో బహుజన శక్తుల పొందిక తగ్గటం దేశ సామాజిక ఆర్థిక మూలాలను బూర్జువా భూస్వామ్య పెట్టుబడుదారి పాలక శక్తులు అనుభవిస్తూ బహుజనలో అణచివేస్తున్న తీరుతో కామ్రేడ్ ఓంకార్ గారు దేశంలో కుల వర్గ జమిలి పోరాటాలు నిర్మించాలని దానిలో భాగంగా నే వర్గ వ్యవస్థలో బాగంమే కుల వ్యవస్థ అని అందుకు నూటికి తొంబై శాతం ఉన్న బహుజన సమాజం అదికారంలోకి రావాలని మహాజన ఫ్రంట్ నిర్మాణం లో బాగమయ్యారని, కామ్రేడ్ భీం రెడ్డి నర్సింహా రెడ్డి గారు సామాజిక న్యాయం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావుడని అన్నారు.

ఇలాంటి త్యాగధనులు నిర్మాణం కావించిన యంసిపిఐ(యు) నేటికీ ఏ బూర్జువా పార్టీలతో కలువకుండ నిర్మాణం చేసిన కామ్రేడ్ ఓంకార్ గారి శతజయంతి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పార్టీ నిర్ణయించిందని అందులో భాగంగా ప్రా రంభం సభ మే 12న కామ్రేడ్ ఓంకార్ స్మారక స్థూపం వద్ద జరుగుతుందని దీనికి సామాజిక మేధావులు కవులు కళాకా రులు హాజరవుతారని ఉద్యమ శ్రేయోభిలాషులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. భవి ష్యత్తు ఉద్యమాల కోసం సహకరించాలని కోరారు.

ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ గ్రామ మాజీ సర్పంచులు ఎండి హుస్సేన్ గీసపాక కొమురయ్య గ్రామ నాయకులు పెరబోయిన ఐలోని గటికే కోటేశ్వర్ సిరి బొమ్మల భాస్కర్ లాల్ మహమ్మద్ సిరి బొమ్మల సుధాకర్ లాసాని బాబురావు పకిడే చందర్రావు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలి

**ఎంఎల్ఏ శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి.**

పరకాల నీలగిరి వార్త.



ఆదివారం సంగెం మండల కేంద్రంలోని పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాన్యం కొన్న మూడు రోజుల్లోనే రైతుల ఖాతాలో నగదు జమ అవుతుందని, ధాన్యం నగదు తో పాటే బోనస్ 500 రూ అదనంగా ఇస్తున్నామన్నారు రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయిం చాలని రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.ఏ గ్రేడ్‌కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ ప్రభుత్వం ఇస్తుందని, దానితో సన్న రకం వరిసాగు భారీగా పెరిగింది అన్నారు.

గత ఏడాది రబీ తో (2023-2024)పోలిస్తే ప్రస్తుత (2024-25) రబి సీజన్ సన్నాల సాగు విస్తీర్ణం 68 శాతం పెరిగిందని, మొత్తం 50.61 లక్షల టన్నుల దిగుబడి వచ్చిందన్నారు. మండల కేంద్రంలో వరిసాగు విస్తీర్ణం 6300 ఎకరాలు అని, సన్న రకాల సాగు విస్తీర్ణం 5670 ఎకరాలు అని, దొడ్డు రకాల సాగు విస్తీర్ణం 630 ఎకరాలు అని తెలిపారు. ధా న్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదు పాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణ, హమాలీలు, గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అన్నారు.ప్రతి కుటుంబం ఆర్థికపరంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,రైతులు నూతన వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ అధిక దిగుబడినిచ్చే పంటలను సాగు చేయాలని అన్నారు.

# బిఆర్ఎస్ నేత పొలాస నరేందర్ జెండా ఆవిష్కరణ

**తెలంగాణ రాష్ట్ర ప్రజల మౌలిక సదుపాయాల కోసమే తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం..**

**బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పొలాస నరేందర్**





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

బిఅర్ఎస్ మాజీ కౌన్సిలర్ నరాల శేఖర్ తెలంగాణ రాష్ట్ర సమితి 25 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం శుభ సందర్భంగా 21 వ వార్డ్ లోని ఉప్పుగడ్డ వీధిలో వార్డ్ టీ ఆర్ ఎస్ మాజీ కౌన్సిలర్ నరాల శేఖర్ ఆధ్వర్యంలో బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొలాస నరేందర్ జెండాను ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం పొలాస నరేందర్ మాట్లాడుతూ అన్ని రంగాలలో వెనుకబడిన తెలంగాణ అభివృద్ధి కొరకే తెలంగాణ రాష్ట్ర సమితినీ గౌరవ కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఏర్పాటు చేయడం జరిగిందని,ముఖ్యంగా ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు నీళ్ళు నిధులు నియమాకాల్లోనే కాకుండా,తెలంగాణ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పించడంలో తీవ్ర అన్యాయం జరుగుతుందన్న ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర సమితిని ఏర్పాటు చేసి ఎన్నో ఉద్యమాలను చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్ దేనని నరేందర్ అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాట అనంతరం,రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చుటకై ,రాష్ట్ర ప్రజల ఆధాభిమానాలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడమే కాకుండా అట్టడుగు బడుగు బలహీనవర్గాల వారికి ఎన్నో సంక్షేమ పథకాలను అందించిన మహానుభావుడు కేసీఆర్ అని నరేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మాజీ కౌన్సిలర్ బి అర్ ఎస్ నేత నరాల శేఖర్ బిఅర్ఎస్ నాయకులు దమ్మ భాస్కర్ నేరెళ్ల మహేష్ చల్ల దిలీప్ రెగుల మధు అవుటు బాబు అమూల్య సంజీవ్ తోట రాకేష్ మామైండ్ల రాము మెరుగు ప్రేమ్ మమిండ్ల సన్నీ నరాల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఎల్లారెడ్డి: విదేశీ పర్యటన విజయవంతంగా పూర్తి చేసుకుని స్వదేశానికి తిరిగివచ్చిన ఎల్లారెడ్డి నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు శ్రీ మదన్ మోహన్ గారిని, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులు మదన్ మోహన్ గారికి పుష్పగుచ్ఛాలు అందించి, జైజయకారాలతో హర్షాతిరేకం వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన తీసుకుంటున్న నిరంతర కృషిని నాయకులు ప్రశంసించారు.
ప్రజల ఆశీర్వాదం, పార్టీ నాయకత్వం తోడుగా, మదన్ మోహన్ గారి నాయకత్వం ద్వారా ఎల్లారెడ్డి నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధించాలనీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్, ఎల్లారెడ్డి పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నీల రవి, లింగంపేట్ మండల మైనారిటీ జనరల్ సెక్రెటరీ మధర్ పాషా, భావనిపేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ రెడ్డి, రాంపూర్ గ్రామం బీసీ సెల్ అధ్యక్షులు ప్రభాకర్, నాలుగవ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ ఉన్నారు.

# 29వ డివిజన్‌లో క్షేత్ర స్థాయిలో పర్యటించిన మేయర్

**వాసవి కాలనీ రామన్న పేట గాంధీ బొమ్మ ప్రాంతాల్లో పరిశీలన**



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

నగర మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29 వ డివిజన్ పరిధి లోని వాసవి కాలనీ రామన్న పేట గాంధీ బొమ్మ గంగపుత్ర వీధి ప్రాంతాల్లో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ఆదివారం క్షేత్ర స్థాయి లో పర్యటించారు. ఈ సందర్భం గా స్థానికం గా ఉన్న శానిటేషన్ డ్రైన్ సి సి రోడ్ల ఏర్పాటు తదితర సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకొని పరిష్కరించడానికి గాను అధికారులతో చరవాణి లో మాట్లాడిన మేయర్ వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరు గా అడిగి తెలుసు కోవడం జరిగిందని సుదీర్ఘం గా అపరిష్కృతం గా ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని ఈ సందర్భం గా మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు ఓరుగంటి పూర్ణ వడ్లకొండ విజయ్ పసునూరి చందర్ పాకాల సాంబయ్య దేవరకొండ కృష్ణ అప్పరాజు లక్ష్మీ కొలిపాక పద్మ సౌరం పద్మ స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పార్టీ ఆఫీసులో ప్రధానమంత్రి మోడీ మన్ కీ బాత్ 121 ఎపిసోడ్





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ అధ్వర్యంలో ప్రధానమంత్రి మోడీ మన్ కీ బాత్ 121 ఎపిసోడ్ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పార్టీ ఆఫీసులో ఎల్ఈడి ద్వారా వీక్షించారు ఈ కార్యక్రమంలో మోడీ మాట్లాడుతూ కాశ్మీర్ ఘటన దేశ ప్రజలందరినీ ఎంతగానో భాదించిన అంశం అని అన్నారు ప్రతి చర్య తీవ్రంగా ఉంటుంది అని అన్నారు అలాగే విద్యాభివృద్ధికి మరియు అన్ని రంగాల అభివృద్ధికి మా ప్రభుత్వం దోహదం చేస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమం గురించి పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో ఏ ప్రధానికి చేయని ఆలోచన దేశ ప్రధాని అయి ఉండి తన మనసులో ఉన్న ఆలోచన ప్రజలతో పంచుకునే గొప్ప కార్యక్రమం మన్ కి బాత్ అని అన్నారు ఈ ఈ కార్యక్రమం ఈరోజు బిజెపి ప్రతి బూతులు బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో అందరూ కూడా తిలకించడం జరిగింది అన్నారుప్రతాప రామ కృష్ణ మాట్లాడుతూ ప్రపంచ దేశాలు కోట్ల మంది వీక్షిస్తున్న మన ప్రధాన మోడీ గారి మన్ కి బాత్ అని అన్నారు ఈ కార్యక్రమానికి ఇన్చార్జిగా మార్త సత్తయ్య గారు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సంటి అంజిబాబు గుడిసె మనోజ్ అన్నం నరసయ్య మెరుగు లక్ష్మణ్ గుంటి కనకయ్య జవ్వాది శేఖర్ మరియు పార్టీ పట్టణ కమిటీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# రాజన్న ఆలయ విస్తరణకు శ్రీకారం

**శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి తీర్థ ఆదేశాల మేరకు మొదలుకానున్న ఆలయ విస్తరణ పనులు**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో శృంగేరి పీఠాధిపతిని కలిసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్ కమిషనర్ శ్రీధర్**

**శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి అర్చకులచే ఏకాంతంగా యధావిధిగా కొనసాగనున్న పూజలు**





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ విస్తరణకు శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి తీర్థ స్వామి వారి అనుమతులతో పనులు ప్రారంభం కానున్నట్లు ప్రభుత్వ విప్ వేములవాడ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు ఆదివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్ దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ లు శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి తీర్థ స్వామినీ కలసి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పై వారితో విపులంగా చర్చించడం జరిగింది గతంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో సీఎమ్ఓ ఓఎస్డీ శ్రీనివాసులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లు రెండు సార్లు శృంగేరి పీఠాన్ని సందర్శించి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి తీర్థ స్వామి వారి అనుమతులు తీసుకొని వెళ్లడం జరిగింది తదుపరి మూడవ సారి విజయవాడకిదేవాదాయ అడ్వైజర్ గోవిందా హరి ఆర్కిటెక్టివ్ సూర్యనారాయణ మూర్తి లు కలసి వెళ్లి పీఠాధిపతి అనుమతులు తీసుకొని వెళ్లడం జరిగింది గత నవంబర్ 20 న రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా దేవదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖా ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉమ్మడి జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్ శ్రీధర్ బాబు మంత్రుల సమక్షంలో శంకుస్థాపన చేయడం జరిగింది తదుపరి రాజన్న ఆలయ విస్తరణకు టెండర్లు వేసే క్రమంలో తుదినమునా లను తీసుకొని శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి తీర్థ స్వామీ వారి అనుమతులు ఇవ్వాలని కోరడం జరిగింది. సుదీర్ఘ చర్చల అనంతరం ప్రతి అభివృద్ధి పనిని క్షుణ్ణంగా పరిశీలించి ఆలయ విస్తరణ పై ముందుకు వెళ్లాల్సిందిగా స్వామివారు చెప్పడం జరిగింది రాజన్న ఆలయ విస్తరణ పనులు జరిగే క్రమంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి ప్రతినిత్యం నిర్వహించే చతుస్కాల పూజలు మహనివేదన నిత్య పూజ కంకర్యాలు యధావిధిగా ఏకాంతంగా దేవాలయ అర్చక బృందంచే ఏకాంతంగా జరపబడును భక్తుల సౌకర్యార్థం ఆర్జిత సేవలు భీమేశ్వర ఆలయంలో జరుపబడుటకు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి తీర్థ స్వామి తాత్కాలికంగా క్యూలైన్ల నిర్మాణం అభిషేక మండపాలు కళ్యాణ మండపాల నిర్మాణం కోసం అనుమతులు ఇవ్వడం జరిగింది వెంట ఎండోమెంట్ సలహాదారు గోవిందా హరి ఆర్బి సిఈ రాజేశ్వర్ రెడ్డి ఆలయ ఈవో వినోద్ రెడ్డి ఆర్కిటెక్ట్ సూర్యనారాయణ మూర్తి అర్చకులు శరత్ సురేష్ శృంగేరి పీఠం తెలంగాణ బాధ్యులు రాధాకృష్ణ శర్మ,ఏఈ రామకిషన్ రావు తదితరులు ఉన్నారు.

# మావోయిస్ట్ పార్టీతో కేంద్ర ప్రభుత్వం చర్చలు నిర్వహించాలి

**కర్రెగుట్ట ప్రాంతం లో కొనసాగుతున్న నరమేధాన్ని ఆపాలి**

**ఆదివాసి జాతిని హననం చేస్తున్న ఆపరేషన్ కగార్ ను ఆపాలి**

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ**

ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి

మావోయిస్ట్ పార్టీతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు నిర్వహించాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం కొమరారం గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు లో భాగంగా కొమరారం పంచాయతీ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. కొమరారం పంచాయతీ కమిటి కార్యదర్శి కామ్రేడ్ బానోత్ సంతు అధ్యక్షత జరిగింది. న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ తుపాకుల నాగేశ్వరరావు, ఇల్లందు మండల కార్యదర్శి కామ్రేడ్ పొడుగు నరసింహారావు లు మాట్లాడుతూ చత్తీస్ ఘడ్, తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో గల కర్రెగుట్ట గత నాలుగు రోజులుగా యుద్ధ క్షేత్రాన్ని తలపిస్తుందన్నారు. ఈ సరిహద్దు ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆదివాసి, గిరిజనులు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయానక వాతావరణంలో మగ్గిపోతున్నారని ఇప్పటికే హెలికాప్టర్స్, డ్రోన్ ల ద్వారా దాదాపు 20 వేల మంది సాయుధ పోలీస్ బలగాలు అక్కడ తిష్ట వేయగా, ప్రతిరోజు ఎన్కౌంటర్స్ జరుగుతున్నాయన్నారు. గత రాత్రి నుండి పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల్లో 40 మందికి పైగా మావోయిస్టులు, ఆదివాసీలు హతమైనట్లు ప్రసార, ప్రచార మాధ్యమాల్లో వార్తలు వస్తున్నాయని ఈ అడవులన్నీ బాంబుల మోతలతో తల్లడిల్లుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని వెంకటాపూర్, వాజేడు, ములుగు ప్రాంతాల్లోనూ వేలాదిగా పోలీసు బలగాలు మోహరించి ఉన్నాయనీ కర్రెగుట్ట పై ప్రాంతంలో ఇప్పటికే ఏర్పాటు చేసుకున్న రెండు బేస్ క్యాంపుల నుండి తెలంగాణ, చత్తీస్ ఘడ్ రాష్ట్రాల్లోని అడవి ప్రాంతాల్లో ముఖ్యంగా ఆదివాసులను వందలాదిగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారని అన్నారు. అమాయకులైన ఆదివాసీలను కాల్చి చంపి మావోయిస్టులుగా చిత్రించే ప్రమాదం ఉందన్నారు. కర్రెగుట్ట ప్రాంతం నుండి అన్ని రకాల సాయుధ పోలీస్ బలగాలని వెంటనే ఉపసంహరించాలని, అరెస్టు చేసిన ఆదివాసి గిరిజనులని వదిలిపెట్టాలని, ఆపరేషన్ కగార్ ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలని సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కొమరారం పంచాయతీ కమిటీ డిమాండ్ చేసారు. మావోయిస్టులు ఇటీవలి కాలంలో శాంతి చర్చలకు తాము సిద్ధమని పదే పదే ప్రకటిస్తున్నా కేంద్ర ప్రభుత్వం అందుకు అంగీకరించకుండా మొండిగా వ్యవహారిస్తున్నదని పైగా ప్రస్తుతం కర్రెగుట్ట అడవుల్లో ఏనాడు లేని విధంగా నరమేధాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. దేశ వ్యాపితంగా మావోయిస్టులతో కేంద్రం శాంతి చర్చలు జరపాలని మేధావుల, ప్రజాస్వామిక, ఆలోచనా పరుల నుండి పెద్ద ఎత్తున డిమాండ్ ముందుకొస్తున్న వాస్తవాన్ని ఇప్పటికయినా గుర్తించి చర్చలకు కేంద్రం ముందుకు రావాలని డిమాండ్ చేసారు. వెంటనే కర్రెగుట్ట బేస్ క్యాంపులను ఎత్తివేయాలని, కేంద్ర ప్రభుత్వం మావోయిస్ట్ లతో చర్చలు నిర్వహించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కొమరారం గ్రామ కార్యదర్శి మోతిలాల్, నర్సయ్య, మండల నాయకులు మూడు మాలు, జోగా క్రిష్ణ, సర్పంచ్ శ్రీను, రాజాలు, తుడుం శ్రీను, వెంకట్రాం, ధర్మ భద్రయ్య, పాపన్న, మల్లెల క్రిష్ణ, నాలి సురేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా అమావాస్య భగలాముఖి మాత పూజ మహోత్సవం: వెంకటేశ్వర శర్మ

**బగలాముఖి మాత ఆలయ నిర్మాత**





నీలగిరి వార్త:-

నర్సాపూర్ సమీపంలో ఉన్న శివంపేట్ గ్రామంలో నిర్మించిన భగలాముఖిమాత ఆలయంలో అమావాస్యను పురస్కరించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు .దానిలో భాగంగా ఈరోజు ఉదయం అమ్మవారికి విశేష పూజ ,తర్వాత యజ్ఞం , ఆ తర్వాత దద్దోజం పులిహోర ప్రసాదం వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రం నలువైపుల నుంచి భక్తులు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ నిర్మాత వ్యవస్థాపకులు వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ 28 సంవత్సరాల తపస్సుతో నిర్మించిన గుడి అని ఇక్కడ ఎవరు ఏకోరికతో వచ్చిన వాళ్ల కోరిక తప్పకుండా నెరవేరుతుందని ప్రతి అమావాస్యకు మరియు పున్నమికి అమ్మవారికి విశేష పూజ కార్యక్రమం చేస్తామని వెంకటేశ్వర శర్మ వివరించడం జరిగింది.

# పర్యటన విజయవంతంగా ముగించుకొని వచ్చిన శాసనసభ్యులకు ఘన స్వాగతం

**పలికిన కాంగ్రెస్ నాయకులు.**



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

జపాన్ పర్యటన ముగించుకొని వచ్చిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావును ఘనంగా స్వాగతం పలికిన ఎల్లారెడ్డి పట్టణ కాంగ్రెస్ నాయకులు పి.ఎ.సి.ఎస్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, కౌన్సిలర్ తిరుపతి, సురేందర్, గఫర్, శకావతలి, సతీష్, భూమయ్య, భారత్,బాల్‌రాజ్ ,తదితరులు పాల్గొన్నారు..

# ఆంజనేయ స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ ఎస్పీ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం భీముని మల్లారెడ్డిపేట గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవస్థానాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఎస్పీ మహేష్ బీ గితె దర్శించుకున్నారు. స్వామి వారికి పూజా కార్యక్రమం పూర్తయిన అనంతరం ఆలయ అర్చకులు శాలువాతో ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఆలయ చరిత్రను కలెక్టర్, ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ఆలయ విశిష్టత, ప్రత్యేకత గురించి స్థానికులు వివరించారు. ఆలయ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, గ్రామంలో ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి పలు అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించారు కార్యక్రమంలో తహశీల్దార్ మారుతి రెడ్డి సీఐ శ్రీనివాస్ ఎస్సైప్రేమానందంతదితరులు పాల్గొన్నారు.

# గులాబీ జెండా ఆవిష్కరణ



ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి

బిఆర్ఎస్ పార్టీ 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పట్టణంలోని 16 వ వార్డులో వార్డు ఇన్చార్జ్ గిన్నారపు రాజేష్, బిఆర్ఎస్ నాయకులు రాచపల్లి శ్రీను ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన బిఆర్ఎస్ జండాను మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, సీనియర్ నాయకులు దిండిగల రాజేందర్ ఆవిష్కరించారు. అనంతరం వరంగల్ లో జరిగే రజతోత్సవ సభకు బిఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఇంటెక్ మహేందర్, చాంద్ పాషా, సంద ప్రవీణ్, శనిగరపు శ్రీరామ్, తుంగపల్లి మహేష్, ఈదుల ముత్తయ్య, మిట్టపల్లి రమేష్, సయ్యద్ బాబా, ఎలుకలపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం



నీలగిరి వార్త, సూర్యాపేట:-

జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఫ్లై ఓవర్ వద్ద ఆదివారం అమావాస్య తిథి సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వీ104ఏ రీజియన్ -6 సూర్యాపేట వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని అన్నారు. గత కొన్నేళ్లుగా వాసవి యూత్ క్లబ్ తరపున అమావాస్య తిథి రోజున అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని అన్నారు. అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ గుమ్మడివెల్లి శ్యాంసుందర్, రీజియన్ సెక్రటరీ యమా సంతోష్, క్యాబినెట్ సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ, ఐఈసి రవీందర్, ఐపీసీలు పబ్బతి వేణుమాధవ్, రాచకొండ శ్రీనివాస్, జడ్సీ మాడుగుల మణికంఠ, భానుపురి సేవా బృందం శ్రీరంగం రాము, మంచాల శ్రీనివాస్, ఓరుగంటి సంతోష్, దాతలు చందావెంకన్న, కందగట్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణులు రాజకీయంగా ఎదగాలి

బ్రాహ్మణ సంఘం పెద్దలు





నీలగిరి వార్త, హుజూర్ నగర్

బ్రాహ్మణ సంఘం లోని మహిళలు రాజకీయ,సామాజిక రంగాల్లో అభివృద్ధి చెందాలని హుజూర్ నగర్ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు డాక్టర్ నారపరాజు వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని స్వయంవ్యక్త శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో ఇటీవల నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన హుజూర్ నగర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దేశ్ ముఖ్ రాధిక అరుణ్ కుమార్,ఎ జి పి గా శ్రీనివాసుల రేణుక రవికుమార్ లకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా శ్రీ కనకదుర్గమ్మ ఆలయం పాలకమండలి సభ్యుడు బాచిమంచి వెంకటేశ్వర్లు (కొండయ్య),ఆలయ అర్చకులు నరగిరినాధుని నరసింహ ఆచార్యులు ఘనంగా స్వాగతం పలికారు.

ఈ సన్మాన కార్యక్రమంలో కార్యక్రమంలో పలువురు బ్రాహ్మణ సంఘం ముఖ్య నేతలు పాల్గొని మాట్లాడుతూ త్వరలో జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా బ్రాహ్మణులకు సముచిత స్థానాలను కేటాయించి గౌరవించాలని కోరారు. బ్రాహ్మణ మహిళలకు పదవులు ఇచ్చి,సహకరించిన రాష్ట్ర మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డికి బ్రాహ్మణ సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. దేవాలయంలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన రాధిక అరుణ్ కుమార్ దేశ్ ముఖ్,శ్రీనివాసుల రేణుక రవికుమార్ దంపతులకు ప్రత్యేక అర్చన చేశారు అర్చకులు. అనంతరం సభా వేదిక మీదికి బ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షుడు సంపన్న ముడుంబా దామోదరాచార్యులు ఆహ్వానించారు. సంఘం సభ్యులు పూల మాలలతో, పట్టు శాలువలతో రాధిక, రేణుక లను ఘనంగా సన్మానించి వేద ఆశీర్వచనం చేశారు. ఇట్టి కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ ప్రధాన కార్యదర్శి ధూళిపాళ రామకృష్ణ ప్రసాద్,సహాయ కార్యదర్శి రమణారావు, బొబ్బిళ్ళపాటి శేషగిరి రావు,కోశాధికారి భువనగిరి శ్యాంసుందర్,మహిళలు ఉమా, చెన్నూరు దీప, అంజని, బాచిమంచి అనంతలక్ష్మి,పెద్దల కల్వకొలను వెంకటవర ప్రసాద్,శ్రీనివాసుల మురళీధర్ రావు, రంగరాజు వాసుదేవరావు, కొండపల్లి సింగమోహన్ రావు,సూర్యాపేట వాస్తవ్యుడు అడ్వకేట్ శ్రీనివాసరావు బ్రాహ్మణ సంఘం ముఖ్య నేతలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

## కలకోవ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-2009 కలిసి చదివిన పదో తరగతి పూర్వవిద్యార్థులఆత్మీయ సమ్మేళనం



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఏప్రిల్ 27

మునగాల: మండలపరిధిలోని కలకోవ గ్రామంలో జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల లో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగానిర్వహించారు,1996-2006 వరకు పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాఠశాల ఆవరణంలో సమ్మేళనం జరుపుకున్నారు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు,విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు బొగ్గారపు రామ్మూర్తి,కొలుకులపల్లి సంజీవరావు, ఖాజామొనిద్దీన్, వస్త్రం నాయక్, శ్రీనివాసరావు, సూర్య నాయక్, అప్పటి విద్యా వాలంటీర్లు సిరా వెంకన్న, ఉపేంద్ర చారి, బుర్రి ప్రవీణ్, లను ఆహ్వానించి ఆశీర్వాదం పొందారు, అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయుల విద్యాబోధనను, గుర్తుచేసుకొని వారిని కొనియాడారు,తరువాత ఉపాధ్యాయులను పూలమాల శాలువాలతో సన్మానించారు,ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పడిసిరి నరసింహారావు, పనస కోటయ్య, మండవ లక్ష్మీనారాయణ, కుభజడ మురళి, సురభి సందీప్, కాసాని శీను,సోమగాని కరుణాకర్, కళ్యాణి, మమత, రజిత, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో బిజెపి పార్టీనాయకులు

**జల్లా జనార్దన్ రావు జన్మదిన వేడుకలకు**

**హాజరైన బిజెపిపార్టీ సూర్యాపేటజిల్లా**

**అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి"**

**అనాధ శరణాలయంలో ఇలాంటి వేడుకలు**

**నిర్వహించడం అభినందనీయం**



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఏప్రిల్ 27

మునగాల:మండలపరిధిలోని ముకుందాపురంగ్రామంలో ఉన్న ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో కోదాడ పట్టణానికి చెందిన బిజెపి పార్టీ నాయకులు,జల్లా జనార్ధన్ రావు, జన్మదిన సందర్భంగా, ఆశ్రమంలోని వృద్ధులకు, మానసిక వికలాంగులకు,అనాధలకు, ఆదివారం పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి అన్న ప్రసాదం పంపిణీ చేశారు,ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి సూర్యాపేట జిల్లాఅధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి, చేతుల మీదుగా అన్నవితరణ కార్యక్రమం చేపట్టి, అనంతరం శ్రీలత రెడ్డి మాట్లాడుతూ,ఇలాంటి జన్మదిన సందర్భంగా జనార్ధన్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని ఇలా వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు,మానసిక వికలాంగులకు,అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని ఇలా ప్రతి ఒక్కరూ స్పందించి వారి వారి గృహాలలో జరిగే వివిధ కార్యక్రమాలలో సందర్భంగా ఇలాంటి అనాధ శరణాలయంలో ఉన్నవారికి వారు సహాయ సహకారాలు అందించి వారికి అండగా నిలవాలని అన్నారు, అదేవిధంగా ఈ ఆశ్రమం కోసం ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి, ఎన్ని ఆటంకాలు ఎదురైనా ఎదుర్కొని,నిర్వహిస్తున్న ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ,సేవలను కొనియాడారు,భవిష్యత్తులో ఈ ఆశ్రమానికి పార్టీ పరంగా తమ వంతుసహాయసహకారాలు అందిస్తానని,పార్టీ శ్రేణులకు వారి వారి కుటుంబాల్లో జరిగే వేడుకల సందర్భంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి మిగిలినవారికి ఆదర్శంగా నిలవాలనివారు అన్నారు,ఈకార్యక్రమంలో బిజెపి పార్టీ కోదాడ నియోజకవర్గ కన్వీనర్ కనగాల నారాయణ, వంగవీటి శ్రీనివాసరావు,సామాజికకార్యకర్త డాక్టర్ వేమూరి సత్యనారాయణ, ఎలమంచిలి శ్రీనివాసరావు, బిజెపిపార్టీ జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షులు వంగాల పిచ్చయ్య, ఓరుగంటి పురుషోత్తం, మల్లెబోయిన వెంకటేష్ బాబు, నాగేంద్ర చారి,డి లక్ష్మి, శోభ, ఉడత విశ్వనాథం, ఎల్లేశ్వరావు, భాగ్యరాజు, యాదా కిరణ్, నల్ల నాగేశ్వరరావు,గజ్జ రామ్మూర్తి, ఆశ్రమ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రసాధనకోసం కెసిఆర్ కృషి మరువలేనిది

**బి.ఆర్.ఎస్.పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బెల్లంకొండ చిన్న వెంకన్న**

**కలకోవ నుండి వరంగల్ సభకు పెద్దఎత్తున తరలివెళ్లిన బిఆర్ ఎస్ నాయకులు**



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు)నీలగిరివార్త: ఏప్రిల్ 27

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కెసిఆర్ అలుపెరుగని పోరాటం చేశారని,తెలంగాణ ప్రజలను ఏకం చేసి ఉద్యమం నడిపించారని బి.ఆర్.ఎస్.పార్టిగ్రామశాఖ అధ్యక్షులు బెల్లంకొండ చిన్న వెంకన్న, అన్నారు. వరంగల్ లో జరుగుతున్న బిఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ సభకు మాజి మంత్రి, గుంటకండ్ల జగదీష్ రెడ్డి, కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, ఆదేశాల మేరకు కలకోవ గ్రామం నుండి పార్టీ నాయకులు తరలివెళ్లారు. ఈకార్యక్రమంలో బెల్లంకొండ చిన్న వెంకన్న మాట్లాడుతూ,ఆంధ్ర పాలకులు తెలంగాణను నిర్లక్ష్యం చేసి, తెలంగాణను ఎడారి గా మార్చిన వేళ తెలంగాణరాష్ట్ర సాధన కోసం కెసిఆర్ ఆమరణదీక్ష చేసి మరణం అంచులవరకు వెళ్లి తెలంగాణ ను సాధించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రములో పది సంవత్సరాల అద్భుతమైన పాలలను అందించారని, ప్రతి ఎకరానికి సాగు నీరు అందించారని అన్నారు. రైతులకు రైతు బంధు, రైతు భీమా వంటి పథకాలు అమలు చేశారని అన్నారు. ఆసరా పెన్షన్ లను 500/- నుండి 2000/- లకు పెంచారని అన్నారు. కాని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతులకు రైతుబంధు అందడం లేదని, రుణమాఫి చాలామంది రైతులకు ఇవ్వలేదని తెలిపారు. ఇప్పుడు రాష్ట్రంలో ఎన్నికలు పెడితే బిఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బెల్లంకొండ చిన్న వెంకన్న, పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు సొసైటీ డైరెక్టర్ పత్తిపాక లక్ష్మీనారాయణ, బీసీ సెల్ కోదాడ నియోజకవర్గ నాయకులు సుంకర శ్రీనివాసరావు,అమరగాని వీరభద్రం గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ మునగలేటి వీరబాబు, అమరగాని వీరబాబు,పాతకోట్ల వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## నేడు కొండమల్లేపల్లిలో కొవ్వొత్తుల ర్యాలీ

**ఎన్ హెచ్ ఆర్ సి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ విజయవంతం చేయాలి**

**సోమవారం సాయంత్రం 6:00 కొండమల్లేపల్లి సెంటర్లో కొవ్వొత్తుల ర్యాలీ**

**విజయవంతం చేయాలని కోరిన ఎన్హెచ్ఆర్సి జిల్లా కార్యదర్శి బండి నరేష్**




దేవరకొండ నీలగిరి వార్త

జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో ఉగ్రవాదుల దాడికి ప్రాణాల కోల్పోయిన పర్యటకుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ జాతీయ మానవ హక్కుల సమితి(ఎన్ హెచ్ ఆర్ సి) ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం 6 గంటలకు కొండమల్లేపల్లి సెంటర్లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా కార్యదర్శి బండి నరేష్ తెలిపారు. మానవ మృగాలైన పాకిస్తాన్ ముష్కరులను తుదముట్టించాలని భారత సైన్యానికి దండుగా నిలవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మృతులకు ఆత్మకు శాంతి, మృతుల కుటుంబాలకు సాను భూతి తెలియజేయాలని తెలిపారు. అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## పేద ప్రజలు ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుంది

**సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు**



నీలగిరి వార్త కోదాడ సూర్యాపేట జిల్లా....

ఈ దేశంలో పేదరికం ఉన్నంతకాలం ఎర్రజెండా పార్టీలు ఉంటాయని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం చిలుకూరు మండలం బేతవోలు గ్రామంలో కామ్రేడ్ దొడ్డ నరసయ్య భవనంలో (సిపిఐ పార్టీ కార్యాలయం) శాఖ మహాసభలు ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలకు పోరెడ్ల ఉపేందర్, తాళ్లూరు రామారావు అధ్యక్షతన జరిగిన సభకి హాజరైన మాట్లాడుతూ దేశంలో పేదరిక రోజు రోజుకు పెరిగిపోతూ సంపద కొద్ది మంది చేతులు బందీగా మారిందని అది కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దశలో కమ్యూనిస్టు పార్టీలు మరింత బలపడాలని దానికోసం కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని కోరారు. గ్రామంలో రెండు నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఒక్కొక్క కమిటీకి 15 మందిని ఎంపిక చేసి మొదటి డివిజన్ కార్యదర్శిగా బెజవాడ వినోదు, సహాయ కార్యదర్శిగా కదారి నరేష్, రెండో డివిజన్ కార్యదర్శిగా తాళ్లూరు వెంకటయ్య, సహాయ కార్యదర్శిగా అలవాల రాజేష్ ను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చేపూరు కొండలు, చిలుకూరు శాఖ కార్యదర్శి లు ఎస్ కే సాయి బెల్లి, సిలువేరు ఆంజనేయులు, మండల నాయకులు పిల్లుట్ల కనకయ్య, తాళ్లూరు మట్టయ్య, పెద మల్లయ్య మహమ్మద్ ఖాజామీయా, బెజవాడ నాగయ్య, తదితరులు పాల్గొన్నారు..

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు సహకరించాలి

**రోడ్లపై పశువులను వదిలితే కఠిన చర్యలు ఎస్సై ప్రవీణ్ కుమార్**

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఏప్రిల్ 27



మునగాల: వేసవిలో రైతులు పశువులను మేతకు వదలడం వలన అవి రోడ్డు మీదకు రావడం వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్ అన్నారు, ఆదివారం ఆయన మునగాల మండల కేంద్రంలో ఓ పత్రిక ప్రకటన ద్వారా మాట్లాడుతూ,రాత్రి సమయంలో పశువులు రోడ్డు మీదకు రావడం వలన చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని, రైతులు ఎవరి గేదెలను వారు ఇంటి వద్ద మేపుకోవాలని సూచించారు, సాగర్ కెనాల్ వెంట ఉన్న రైతులు తమ వ్యవసాయ మోటర్లు, పొలాల్లో బావుల దగ్గర,ఉన్న మోటార్లను,వ్యవసాయ పనిముట్లను, జాగ్రత్తపరచుకోవాలని, రైతుల పొలాలు పూర్తయిన వెంటనే, మోటార్ల వైర్లను తీసుకొని ఇంటిదగ్గర జాగ్రత్త పరుచుకోవాలని అన్నారు,లేనిచో వాటిని దొంగలు దొంగలించే అవకాశం ఉందని, వ్యవసాయ కరెంటు ట్రాన్స్ఫారం వైర్లు ప్రమాదవశాత్తు గాలి దుమారాలకు తెగి పశువులకు, మరేదైనా జీవాలకు తగిలి మరణించే అవకాశం కలదు కనుక వ్యవసాయ కరెంటు ట్రాన్స్ఫారం బందు చేయవలెనని కోరారు.

## కెసిఆర్ ఎల్లప్పుడూ తెలంగాణ ప్రజల హృదయాలలో కొలువై వుంటారు



**తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, మాజీ**

**మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆకుల లవకుశ**

**వరంగల్ సభకు 25 వ వార్డు నుండి**

**పెద్దసంఖ్యలో తరలివెళ్లిన బిఆర్ ఎస్ పార్టీ శ్రేణులు**

నీలగిరి వార్త, సూర్యాపేట:-

తెలంగాణ రాష్ట్ర సాధకుడు, బంగారు తెలంగాణ రాష్ట్ర నిర్మాత కెసిఆర్ ఎల్లప్పుడూ తెలంగాణ రాష్ట్ర ప్రజల హృదయాలలో కొలువై వుంటారని, బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆకుల లవకుశ అన్నారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 25 వ వార్డు నుండి వరంగల్ లో జరుగుతున్న బిఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ సభకు పెద్దసంఖ్యలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆకుల లవకుశ మాట్లాడుతూ 25 ఏళ్ల బిఆర్ ఎస్ పార్టీ ప్రస్థానంలో కెసిఆర్ అనేక కష్టాలు అనుభవించారని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పద్నాలుగు సంవత్సరాల పాటు అహింసా పద్ధతిలో పోరాటం చేసి, తెలంగాణ రాష్ట్రములోని సబ్బండ వర్గాలను ఏకం చేసి తెలంగాణ రాష్ట్రం సాధించారని అన్నారు. పదేళ్ల బిఆర్ ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్నిరంగాలలో అభివృద్ధి సాధించిందని, అన్ని వర్గాల సంక్షేమం కోసం కెసిఆర్ అనేక పథకాలు అమలు చేశారని అన్నారు. ప్రజలు తిరిగి కెసిఆర్ పాలన కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ వార్డు అధ్యక్షులు శ్రీపాద జానకిరాములు పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పసరబోయిన వెంకన్న, సారగండ్ల కోటయ్య, మోరా జానకిరాములు, బైరు వెంకన్న ముదిరాజ్, చత్తూర్ సింగ్, వాడపల్లి సైదులు, గుడిపూడి నాగేశ్వరరావు, చంద్రమౌళి, రమేష్, మణి, గణేష్, సైదులు, చిన్న సాయి తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల సంక్షేమ అభివృద్ధికి ఇక నుండి అభివృద్ధి కమిటీలు వేస్తాను

**ముత్తినేని వీరయ్య స్టేట్ కో - ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ - హ్యాండీక్యాప్డ్**

నీలగిరి వార్త /ఏప్రిల్ 27/నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులు స్వయం సమృద్ధి సాధించాలి అని అత్యంత ప్రతిష్టత్మాకంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం లో ఎస్సీ కార్పొరేషన్ లో %ాజ% వికలాంగుల కి, బీసీ కార్పొరేషన్ లో బీసీ వికలాంగుల కి 5% ఎస్టి కార్పొరేషన్ లో ఎస్టి వికలాంగుల కి 5%మైనారిటీ కార్పొరేషన్ లో మైనారిటీ వికలాంగుల కి 5%%జుదీజ% లలో %జుదీజ% వికలాంగుల కి 5% దాదాపు 300 లకోట్ల రూపాయలు రుణాలు వికలాంగుల పొందే అవకాశం వచ్చిన తరుణం లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వికలాంగుల సంఘాలకి దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఇప్పటి వరకు జరిగిన వికలాంగుల సంక్షేమం పట్ల అందరు హర్షం వ్యక్తం చేశారు. ...ఇంకా రావాల్సిన సంక్షేమం పట్ల %a%క్రింది స్థాయి వరకు చివరి వికలాంగుడి వరకు లబ్ది జరిగేలా కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం తో పాటు కాంగ్రెస్ పార్టీకి అనుబంధం గా ఉన్న వికలాంగుల సంఘాలు తోపాటు మిగిలిన వికలాంగుల సంఘాలు కి ప్రాధాన్యత ఇస్తూ ప్రతీ మండలానికి 5గురు చొప్పన వికలాంగుల సంక్షేమ అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుంది దీనితో పాటు పలు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది.